# మునిమాణిక్యం,

రచయిత
మునిమాణిక్యం
నరసింహారావు
(బి.ఏ.యల్.టి.)

* * *

ఆది సాయంసమయము. పశ్చిమ దిక్సతి ఎర్రనిగన్నేరు పువ్వువంటి చీరగట్టుకొని నిండు చందమామలాంటి బొట్టుపెట్టుకొని, చక్కని చుక్కలలాంటి పిల్లలమధ్య నిలబడి ఉండే సమయము.

పొద్దస్తమానము పొలాన ఉండి సమయానికి ఆవు ఇంటికివచ్చి తన దూడలమధ్య నుంచుని మాతృప్రేమను ఒలికిస్తూ ఉంటుంది.

పక్షులు గూళ్ళకుచేరి పిల్లలతో కువకిచలాడుతూఉండే సమయము. ప్రకృతి అంతా ఒక మాతృమూర్తి అయి కనపడే సమయము.

మీరు మా ఇల్లును చూడాలంటే ఆసమయాన్నిరండి. ఎంత హాయి అయిన సమయమది. చల్లని సముద్రపుగాలి మీకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది

తలవంచుకొని నడువవద్దు. చూడండి అటూ ఇటూ చూస్తూ నడవండి. తల్లులు పసిపిల్లల నెత్తుకొని బుజ్జనకూళ్లు పెడుతున్నారు. ఆమె పిల్లవాడి తప్పటడుగులుచూచి మురిసిపోతోంది. ఈమె తన బిడ్డ ముద్దు పలుకులను విని ఉప్పొంగిపోతోంది.

ఇవన్నీచూస్తూ ఆరోడ్డునే సరాసరి వెళ్లండి.

ఆహా ఎంత మంచి సమయము అది; ఆకాశంలో కృత్తిక కనపడుతున్నది. కృత్తికకు తూర్పుగా ఎర్రని రోహిణి మెరుస్తున్నది. దానికి సమీపంలో మృగశిర చుక్కలు మూడు ముచ్చటగా మిసమిసలాడుతూ ఉన్నవి ఆవల ఆర్ద్ర ఎర్రగా ప్రకాశిస్తూంది. ఆరు నక్షత్రాలముచ్చటైన సమూహంఅది

అయ్యో పిచ్చివాడా ప్రాణం లేని ఆ నక్షత్రసమూహాన్నిజూచి ముచ్చట పడుతున్నావా!

ఆగు.. ఆగు.

అదే మా ఇల్లు.

ఆ అరుగుపైన ఉన్నటువంటి, సజీవమైనటువంటి నక్షత్రమట్కాన్ని జూస్తూ కాస్త నిలవబడు. పిల్లలతోడిలాగ ముచ్చటగా ఉందే, ఆవిడే, దాచటం ఎందుకూ, ఆవిడే మా ఆవిడ.

ఏమిటీ ఆమెపేరు?

సిగ్గుపడతాననుకొన్నారా? ఉంహు. గర్వంగా చెబుతాను మా ఆవిడపేరూ, రాణీసాహెబా, కాంతయ్యమ్మారావు జబ్బతుల్ యాకరాన్ సుల్తానా, బీగం.

చూడండి ఆవిడను, మా ఆవిడ అందమైన మనిషి కాదూ? అవును, చక్కనిమనిషిమటుకు అవును.

చూడండి ఆవిడ అంత పొడుగూకాదు, అంత పొట్టీగాదూ సరీగా మట్టసంగా ఉంది. అంత అతిచక్కనిదీ కాదూ, అంత అనాకారీగాదు. కాని చూడటానికి మటుకు ముచ్చటగా ఉంటుంది. ఆవిడ అంత ఎరుపూగాదూ, అంత నలుపూగాదు ఆవిడది అదో తమాషాఅయిన రంగు. ఆరంగు ఈలాంటిదీ అని వర్ణించి చెప్పటానికి వీల్లేదు. అదేమిటో ఒక్క చక్కని శరీరచ్ఛాయఅది. మామంచి అందమైనచాయ.

ఇంటావిడను చూశారుగదా. ఇంట్లోకి వెళ్లండి. ఆ హాలులో పిల్లలు ఎక్కేసైకిల్సు రెండు ఉంటాయి. విరిగిపోయిన రెండు మూడు కుర్చీలు అతిథులను ఆహ్వానిస్తూ ఉంటాయి.

కొంచెం అటూఇటూ చూస్తిరా కనపడతయి విచిత్రమైన వస్తువులు. తోకలు విరిగిపోయినా పౌరుషంఏమాత్రం తగ్గలేదు, ఆ గుడ్లు ఉరిమి చూస్తూన్న ఆరెండు కుక్కలకూ. అవి మా ఇంటికి కాపలాగా ఉంటూ వున్నవి.

జూలు వేలాడేసుకొని, భయంకరంగా చూస్తూ అక్కడ పడుకున్నదే, అదే మా సింహము. దానికి ఈమధ్యనే ప్రమాదవశంచేత కాలువిరిగింది. మా చిట్టి [illegible] కెం

**T. Went-worth Pym. D. S. O. M. A. (British Medical Association)**

# యొక్క ఉజ్జ్వలత్వం

*మాపాఠకులలో ఒకరైనను ప్రతి కూలాభిప్రాయమును తెలుపకుండుకేని కౌమపురుషార్థవిషయక వ్యాసములను మరికొన్నిటిని మా సక్రమమున ప్రచురింతుము.*

—సంపాదకుడు.

* * *

పాదం వైపు ముడుచుకునివుంటాయి. చేతివేళ్ళు కొంచెం పెద్దవిగా వుంటాయి. ఆబిడ్డ చిన్నారికళ్ళు నీవైపు తేరిపారచూస్తాయి. కాని ఇంకా ఆచిన్నారికళ్ళకు చూసేశక్తి వుండదు. ఆబిడ్డచెవులు శ్రీకారాలలాగున సొంపైవుంటాయి. అవి రూపానికి శ్రీకారాలేకాని వానికి ఇంకా వినేశక్తివుండదు. ఆబిడ్డకు కితకితలుపెట్టడానికి మనం ప్రయత్నించవచ్చు. అట్లా ప్రయత్నించడం మన తెలివితక్కువతనాన్ని తెలియచేస్తుంది. ఏమంటారా ఇంకా ఆ బిడ్డకు స్పర్శజ్ఞానం ఏమీవుండదు. కొన్నివారాలు అతిక్రమించేవరకు ఆబిడ్డ చూడడం, వినడం, స్పర్శను అనుభవించడం అనేశక్తుల్ని పొందలేదు. అప్పుడైనా ఆబిడ్డకు పట్టుకోడానికి ఏదైనా చూపిస్తివంటే క్రిందపక్కనిపట్టుకోక పైదిక్కున పట్టుకుంటుంది. ఏమంటారా ఆ బిడ్డకు అంతా తలక్రిందులుగా కనిపిస్తుంది. మార్పులు అతిక్రమించినప్పుటనుగాని ఆబిడ్డకు ఈతల క్రిందులతనంపోదు. ఈతలక్రిందుల ప్రపంచంలో ఆబిడ్డ ఇట్లుకొంతకాలానికి కాని తలక్రిందులుకాదు. మీరు, నేను అందరమూ ఒకనాడు ఇట్లు తలక్రిందులుగా వుండినవారమే.

ఒకపుష్కరం గడుస్తుంది. బిడ్డ ఏబిడ్డఅయినా— మగ, ఆడవివక్షత లేకుండా— మార్పువస్తుంది.

పంద్రెండుఏళ్ళు నిండినమగబిడ్డ! యౌవనప్రాదుర్భావం అయింది. చిన్నతనపుచేష్టల్ని క్రమంగా వదిలేస్తాడు. అతనికి తెలియకుండానే మార్పువస్తుంది. పురుషోచితమైన కృత్యాలు ఎన్నిటిమీదికో అతని మనస్సుపోతుంది. నీళ్ళు పోసుకోమని, మొగంకడుక్కోమని, చేతులు కడుక్కోమని, శుభ్రంగావుండమని ఇప్పుడు తలిదండ్రులు వుపదేశంచేయనక్కరలేదు. లోననుండి వువ్వెత్తుగ వుబికే వుత్సాహంఏదో అతనిచే ఈపనుల్ని చేయిస్తుంది. నీవు నిశితంగా అతన్ని పరిశీలిస్తివంటే— కాని నిశితంగా పరిశీలించవలసిన అవసరమేవుండదు. పరిశీలించకయే చూచినమాత్రాన్నే— అతడు జుట్టు విషయంలో అతిశ్రద్ధచూపుతూవుండడం తెలిసివస్తుంది. చిన్నతనంలో ఏడ్చికాని తలదువ్వించుకోని అల్లరి పిల్లవాడు ఇప్పుడు ఏనప్పుడు... ప్పుడు తలదువ్వమని వేడిస్తూ క్రమంగా తానే దువ్వుకుంటూవుంటాడు తలదువ్వుకుని తోడిబాలురతో ఆ... కోడానికి కుతూహలపడతాడు. కం... స్వరంలో మార్పువస్తుంది. ... యరానిగాంభీర్యంఏదో ఆకంఠ... రాన్ని ఆవహిస్తుంది. చుస్తులు... భ్రోగావుండాలనేవాంఛ తీవ్రత... అవుతుంది. ఇన్నాళ్ళు వుంటు... వున్న ఆడపిల్లల్నిచూపి అసహ్య... చుకోవడం అనేగుణం ఇప్పుడు ... మంగా తగ్గిపోతుంది. పైగా వా... అంటే ఒకవిధమైన అభిమా... పొడసూపుతుంది. ఈ అన్ని మా... ర్పులవల్లా నీవు అతనిలో యౌ... ప్రాదుర్భావంజరిగిందనీ అతడు ... హేను, పదహారుఏళ్ళవాడు ఆయ... డనీ తెలుసుకుంటావు.

ఆతనిలో కలుగుతూవున్న మార్పుఅంతా ఏమిటి? ఈయౌ... వనప్రాదుర్భావకాలంఏమిటి? ... మపురుషార్థం యొక్క (సె... [Sex]యొక్క) వుజ్జ్వలత్వం. ఇ... టివరకు ఈసెక్సుభావం ఆతని... నిద్రాణమైవుండినది. ఇప్పుడు వు... లత్వంపొందింది. ఇక జీవితాం... వరకూ అది ఆతనితోనే వుండి... తుంది.

పంద్రెండుపళ్ళునిండిన ఆడబి... జీవయాత్రలో మగబిడ్డతొక్కు... వచ్చిన మార్గాన్నే ఇంతవరకు ... బిడ్డకుండా తొక్కుతూవచ్చి...

గాని ఆలోక్కకురావడంలో కొం చెం మృదుత్వము, నాజూకు కనిపిస్తుంది. మగబిడ్డకంటె ఒకటి రెండేండ్లు ముందుగానే ఆమెకు యౌవనప్రాదుర్భావం అవుతుంది. చిన్నప్పటినుంచీకూడా మగబిడ్డల కున్న చిక్కు ఈమెతో వుండదు. స్నానీళ్ళుపోసుకోమని, కాళ్ళుచే తులు శుభ్రంగా కడుక్కోమని, ఉదయం మొగంకడుక్కొని బొట్టు కాటుక పెట్టుకోమని మొగపిల్లలకు చెప్పినంతగా ఈమెకు చెప్పనక్కర లేదు. అతిబాల్యంనుంచి ఆడపిల్ల లు తమ అలంకారప్రియత్వాన్ని కనబడిస్తారు. షోకుచేసుకోవడంలో ఆమె చిన్నప్పటినుంచీ సహజమైన అభిరుచివుంటుంది. ప్రపంచానికి తన ఆకర్షణంతో పనివున్నదనే విష యం ఆమె చాలచిన్నప్పుడే గ్రహి స్తుంది. అది ఈశ్వరాదేశం. ఆ మెలో సెక్సుప్రభావం మగవారిలో కంటె ఒకటి రెండు ఏండ్లు ముందు గానే కనిపిస్తుంది. పదమూడుపళ్ల పైబడిన్నీ పద్నానుగుపళ్లకు లో పున్నీ ఆమె పుష్పవతి అవుతుంది. నెలసరిబుతువే ఆమెకు యౌ వనప్రాదుర్భావం అయిందనడానికి సాక్ష్యం.

పురుషుణ్ణి చూడండి. అతడు పద హారు పళ్ళకి నూనూగుమీసాల లేత్నయౌవనుడు. పై పెదవిమీద చెంపలమీద వెంట్రుకలు మొలవ డానికి ప్రారంభిస్తాయి. కొంతకా లంవరకు అతడు వానిని అంతగు_ర్తిం చడు. కాని అతనిస్నేహితులు వూ రుకోక నర్మగర్భంగా అతన్ని ఆక్షే పించడానికి ఆరంభిస్తారు. అప్పుడు అతడు మంగలివానిశరణు పొందు తాడు. ఆమీదట అది అతనికొక నిత్యకృత్యం అవుతుంది. బుజాలు ఎగుబుజాలుఅవుతాయి. వక్షస్థలం విశాలంఅవుతుంది. కాళ్లు పొడుగు గా సాగుతాయి. కంఠములో మా టలుపుట్టునాళము దాదాపు రెట్టిం పుసైజుకు పెరుగుతుంది. కంఠస్వ రంలోని గాంభీర్యం స్థాయీభావా న్ని పొందుతుంది. ఈమార్పులతో బాటే అతని వృషణములు పెద్దవై ప్రకృతిఅనుగ్రహించిన అండకోశ ములసంచిలో భద్రమై కాళ్లనడు మను పురుషాంగమునకు దిగువను వుంటాయి. అతడు అన్నివిధముల పురుషుడు.

ఇక యౌవనప్రాదుర్భావకా లంలో స్త్రీలో కానవచ్చేమార్పు లు ఇంతకంటె ప్రస్ఫుటాలై వుం టాయి. ఆమె ఇప్పుడు మునుపటి వలె తలనుంచి పాదాలవరకూఒకే సదునుగావుండే విగ్రహంకాదు. ఆ విగ్రహానికి ఏదో ఒక కొత్తపోత వస్తుంది. ఆమె స్తనాలు ఉబికి ఉదు లైవుంటాయి. ఆమెనితంబాలు విశాలంఅవుతాయి. ఆమెకంఠం శంఖస్వరూపానికి దాయాది అవు తుంది. ఆమెచేతులు, కాళ్లు స్త్రీ సహజమైన వంపుల్ని, వయ్యారా ల్ని అలవరచుకుంటాయి. ఆ అతి లోకసౌందర్యానికి ఆమెమొగం సమగ్రత్వాన్ని కలిగిస్తుంది, ఆమె అన్నివిధాలా స్త్రీఅయినదనే విష యాన్ని-చాటుతుంది.

స్త్రీవిషయంలో పురుషులకు వలె పైకివచ్చే వృషణాలులేవు. అండాశయాలు ఇప్పుడు ఆమెశరీరం లో పనిచేస్తూవుంటాయి. స్తనాల లో, నితంబాలలో, విగ్రహంలో వచ్చినమార్పులు ఆమెకామపురు షార్థం యొక్క ప్రయోజనాన్ని పొం దడానికి సంసిద్ధురాలైవున్నదనే విషయాన్ని లోకానికి తెలియచే స్తాయి.


## ఆలసించిన దొరకని హాస్యగ్రంథాలు

5 అణాల పోస్టుబిళ్లలు పంపితే

1. పెళ్లాన్ని ఎలాపిలవడం? 2. అనుమానాలు ఆయన - ఆవిడ, 3. ధ్రువ, 4. చింకిజోడు, 5. తాళంచెవితగాదా.

అనే ఐదు కడుపుబ్బ నవ్వించు హాస్యగ్రంథాలు పోస్టేజి మేమే భరించి మీకు పంపిస్తాము.

—నేడేపంపించండి—

ఆంధ్రభూమి బుక్కుడిపో, వేపేరి పోష్టు, మద్రాసు.